# ధ్వని పరిణామాలు 02

# వర్ణాధిక్యం

వ్యాఖ్యాత

డా. రామక పాండురంగ శర్మ

# ఇదీ వరుస ....

➢ ధ్వని పరిణామాలు

I. వర్ణాగమం / వర్ణాధిక్యం

1. స్వరాగమం
   1) ఆది స్వరాగమం ( Protheosis)
   2) మధ్య స్వరాగమం / స్వరభక్తి (Anaptyxis)
   3) అంత్య స్వరాగమం
2. వ్యంజనాగమం
   4) ఆదివ్యంజనాగమం
   5) మధ్య వ్యంజనాగమం
   6) అంత్య వ్యంజనాగమం
3. స్వర వ్యంజనాగమం
   7) స్వర వ్యంజనాగమం


# ధ్వని పరిణామాలు

- వర్ణాగమో వర్ణవిపర్యయశ్చ
  ద్వౌ చాపరౌ వర్ణవికారనాశౌ । -నిరుక్తమ్.
- ✓ వర్ణాగమం/వర్ణాధిక్యం ( శ్రీ > సిరి)
- వర్ణవిపర్యయం/వర్ణవ్యత్యయం (నవ్వులాట > నవ్వుటాల)
- వర్ణవికారం ( అగ్ని > అగ్గి )
- వర్ణ నాశం/వర్ణలోపం ( మక్క+కంకి > మక్కంకి)

# వర్ణాగమం / వర్ణాధిక్యం

# వర్ణాగమం / వర్ణాధిక్యం

- ✓ సామ్యంవలన పదంలో కొత్తవర్ణాలు వచ్చి చేరడాన్ని వర్ణాధిక్యం/వర్ణాగమం (Addition of syllable) అంటారు.
  - ➢ కోలాటం > కోలాటకం
  - ➢ దొంగాటం > దొంగాటకం
  - ➢ నడిరేయి > నడికిరేయి
  - ➢ వేగుచుక్క > వేగురుచుక్క
  - ➢ చిచ్చు కన్ను > చిచ్చఱకన్ను
  - ➢ చింపి జుట్టు > చింపిఱిజుట్టు




వర్ణాగమం
స్వర
వ్యంజన
స్వరవ్యంజన
ఆది
మధ్య
అంత్య
ఆది
మధ్య
అంత్య
Teluguthesis.com

# స్వరాగమం

# స్వరాగమం

✓ పదంలో కొత్త స్వరం వచ్చి చేరడాన్ని స్వరాగమం / స్వరాధిక్యం అంటారు. ఇది మూడు విధాలు –

1. ఆదిస్వరాగమం
2. మధ్య స్వరాగమం
3. అంత్యస్వరాగమం


వర్ణాగమం
స్వర
ఆది
మధ్య
అంత్య

# ఆదిస్వరాగమం – Protheosis

- ✓ ఆదిస్వరాగమం – Protheosis

  పదాదిన స్వరం వచ్చి చేరడం

- ➢ సం. రథః > తె. అరదము
- ➢ సం. రాజా > త. అరసు
- ➢ సం. రామః > త. ఇరామన్
- ➢ ఇం. స్కూల్ > ఇస్కూలు

# మధ్య స్వరాగమం/స్వరభక్తి - Anaptyxis/Epenthesis

- ✓ మధ్య స్వరాగమం/స్వరభక్తి - Anaptyxis/Epenthesis ఉచ్ఛారణ సౌలభ్యంకొరకు సంయుక్తాక్షరాన్ని మధ్యలో అచ్చు చేర్చి విడగొట్టడం
  - సం. యత్నము > తె. జతనము
  - సం. యాత్ర > తె. జాతర
  - సం. కీర్తి > తె. కీరితి
  - సం. చంద్రుడు > తె. చందురుడు

# అంత్య స్వరాగమం

- ✓ అంత్య స్వరాగమం – హలంత పదాల చివర ఉచ్ఛారణ సౌలభ్యంకొరకు చివరన ‘ఉ’ చేర్చడం చాలా ద్రావిడభాషల్లో ఉంది.


- ➢ త. కణ్ > తె. కన్ను
- ➢ త. పాల్ > తె. పాలు
- ➢ ఇం. డ్యాం > తె. డ్యాము

# వ్యంజనాగమం

# వ్యంజనాగమం

✓ పదంలో కొత్త వ్యంజనం వచ్చి చేరడాన్ని వ్యంజనాగమం అంటారు.
ఇది మూడు విధాలు –

1. ఆది వ్యంజనాగమం
2. మధ్య వ్యంజనాగమం
3. అంత్య వ్యంజనాగమం


వర్ణాగమం
వ్యంజన
ఆది
మధ్య
అంత్య

# ఆది వ్యంజనాగమం

- ఆది వ్యంజనాగమం – పదాదిన హల్లు వచ్చి చేరడం.
  - ఎసరు > వెసరు
  - ఏట > వేట
  - అడలు > హడలు
  - క. ఎచ్చరికె > హెచ్చరిక
  - సం. ఆరాత్రిక > ప్రా. ఆరతి > హారతి

# మధ్య వ్యంజనాగమం

- పదమధ్యంలో వ్యంజనం వచ్చి చేరడాన్ని మధ్యవ్యంజనాగమం అంటారు.
  - మా+అమ్మ > మాయమ్మ
  - నడిరేయి > నడికిరేయి
  - వేగుచుక్క > వేగురుచుక్క
  - చిచ్చు కన్ను > చిచ్చఱకన్ను
  - చింపి జుట్టు > చింపిరిజుట్టు

# అంత్య వ్యంజనాగమం

- ✓ పదాంతమందు వ్యంజనం వచ్చి చేరడాన్ని అంత్యవ్యంజనాగమం అంటారు.
  - ➢ గట్టు + విలు (బ.వ్రీ.సమాసంలో) > గట్టువిలుతుడు
  - ➢ కోలాటం > కోలాటకం
  - ➢ దొంగాటం > దొంగాటకం
  - ➢ సం. వనమ్ > తె.వనంబు
  - ➢ హిం. పర్వా > భోజ్ పురి. పర్వాహ్

# స్వరవ్యంజనాగమం

వర్ణాగమం

స్వరవ్యంజన

# స్వర వ్యంజనాగమం

- ✓ పదంలో స్వరమూ, వ్యంజనమూ వచ్చి చేరడాన్ని స్వరవ్యంజనాగమం అంటారు.

- కంటె > కంటియ
- గడె > గడియ
- దీవె > దీవియ

# ఇంత వరకు.....

- ధ్వని పరిణామాలు

I. వర్ణాగమం / వర్ణాధిక్యం

1. స్వరాగమం
   1) ఆది స్వరాగమం ( Protheosis)
   2) మధ్య స్వరాగమం / స్వరభక్తి (Anaptyxis)
   3) అంత్య స్వరాగమం
2. వ్యంజనాగమం
   4) ఆదివ్యంజనాగమం
   5) మధ్య వ్యంజనాగమం
   6) అంత్య వ్యంజనాగమం
3. స్వర వ్యంజనాగమం
   7) స్వర వ్యంజనాగమం

# ధన్యవాదాలతో ....

డా. రామక పాండురంగ శర్మ

ఇది

Academy.TeluguThesis.com

వారి సమర్పణ